ప్రజాశక్తి

గురువారం 19 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ

ప్రభుత్వం చూపు పెద్ద ప్రాజెక్టుల వైపు

- చిన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలి
- నీరందించి రైతులు ఆదుకోవాలి
- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. సూర్యనారాయణ

ప్రజాశక్తి- మేదరమెట్ల

ప్రభుత్వం పెద్ద ప్రాజెక్టుల వైపే చూస్తుందని, చిన్న ప్రాజెక్టులను పూర్తిచేసే ఆలోచనలో లేదని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ తెలిపారు. కోరిశపాడు మండల పరిధిలోని యర్రం చిన్నపోలిరెడ్డి, తమ్మవరం-2 ఎత్తిపోతల పథకాలను పూర్తిచేయాలని కోరుతూ రెండో రోజు బుధవారమూ పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా మేదం మెట్లలో బహిరంగ సభను నిర్వహించారు. సభలో సూర్య నారాయణ మాట్లాడుతూ పెద్ద ప్రాజెక్టులలో ఎక్కువ డబ్బులు వస్తాయి కాబట్టి చిన్న ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడం లేదన్నారు.చిన్న ప్రాజెక్టుల వల్ల రైతులకు మేలు కలుగ ుతుందన్నారు. వ్యవసాయం బాగుం టుందన్నారు. రైతులకు వనరులను అందించే క్రమంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని తెలిపారు. నష్టాలను తట్టుకోలేక ఆత్మహత్యలకు రైతులకు పాల్పడుతున్నారు. యర్రం చిన్నపోలిరెడ్డి, తమ్మవరం-2 పథకాలకు రూ. 100 కోట్లు ఖర్చు పెడితే 25 వేల ఎకరాలు ▸ 2లో

నిందితులందరినీ తేల్చమన్నాను..

- కలెక్టర్, ఎస్‌పికి స్వయంగా చెప్పినా స్పందనలేదు
- విచారణ తీరు సరిగా లేనందునే ఇబ్బందిగా మారింది
- పార్టీ మారాల్సిన అవసరం లేదు
- పవన్‌తో ఏనాడూ మాట్లాడలేదు
- ప్రజాశక్తితో మాజీ మంత్రి బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

నకిలీ స్టాంపుల వ్యవహారంలో బాధ్యులం దరిపైనా చర్యలు తీసుకోవాలని. అందులో ఎవరెవరున్నారో బయటకు తీయాలి... అందరి బాగోతాలు తేల్చాలని స్వయంగా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్‌పి మల్లికగర్‌గకు చెప్పాను. నాలుగు రోజులైనా స్పందనలేదు. ఒకరిద్దరిని అరెస్టు చేయడం. మిగతావారి పేర్లను అధికారికంగా తేల్చకుండా లీకులు ఇవ్వడం వల్ల తనకు ఇబ్బందిగా మారిందని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పారు. నకిలీ స్టాంపుల కుంభ కోణంలో విచారణ సజావుగా లేదనే అంశంపై ఆయన అసంతృప్తిగా ఉన్నారనే ప్రచారంపై ప్రశ్నించగా ఆయన

స్పందించారు. ప్రజాశక్తితో బుధవారం మాట్లాడారు. తనకు ఎలాంటి సంబంధంలేని ఈ వ్యవహారాన్ని కావాలనే తనకు, తన కుమారుడికి చుడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధంలేని విషయంలో తామెందుకు పడాలని ఆయన ప్రశ్నించారు. పోలీసుల విచారణ తీరు నచ్చనందునే గన్‌మెన్లను వెనక్కిపంపినట్లు తెలిపారు. ఎవరిపైనా అలగాల్సిన అవసరం తనకు లేదన్నారు. తాను నిజాయతీగానే ఇప్పటి వరకూ రాజకీయాలు చేశామన్నారు. తనకు అవకాశం ఉన్న మేరకు .పేదలకు సాయం చేస్తుంటే కోట్లు సంపా దించానని ప్రచారాలు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అప్పులు తెచ్చి పేదలు అడిగితే కాదనలేక సాయం చేస్తున్నానన్నారు. అప్పులు తెచ్చి ఎవరికీ ఎగ్గొట్టలేదని చెప్పారు. తమ తాతల కాలం నాడే 300 ఎకరాలు పొలం ఉందన్నారు. ఇందిరాగాంధీ హయాంలో భూసంస్కరణలు వచ్చినపుడు 70 ఎకరాలను వదులుకున్నామని గుర్తు చేశారు. ఎవడో నకిలీ స్టాంపులు తయారు చేయించి ఏదేదో చేస్తుంటే తనకు ఎలా తెలుస్తుంది? తనకేమి సంబంధం ఉంటుంది? అని అన్నారు. అందుకు అందరిపేర్లు బయట పెట్టాలని తాను బహిరంగానూ చెప్పానని గుర్తు చేశారు. కలెక్టర్,ఎస్‌పిలను పిలిచి స్వయంగా ఈ విషయాన్ని చెప్పినా వారు సక్రమంగా స్పందించ లేదన్నారు. నాలుగు రోజులైనా దీనిపై ఏమీ మాట్లాడ లేదన్నారు. కొందరిని అరెస్టు చేశాక కొందరిపేర్లు పోలీసులే లీకులు ఇవ్వడం ఏమిటన్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని టిడిపి చోటామోటా నేతలు తనపైనా ఆరోపణలు చేయడం ఏమిటన్నారు. నిజాయతీగా విచారణ చేయమన్నందుకు తనపై విమర్శలు చేయడం సరికాదన్నారు. నకిలీ స్టాంపులలో ఎవరున్నారో అందరినీ తేల్చి లోపల వేయమని చెప్పా నన్నారు.ఆ పనిచేయడంలో ఉన్నతాధికారులు ఇద్దరూ సరైన రీతిలో స్పందించలేదన్నారు. వీరి తీరు వల్ల తనకు చెడ్డపేరు వస్తుందన్నారు. పార్టీ మారుతున్నాననే ప్రచారంపైనా ▸ 2లో

అదను దాటె.. నారు ముదిరి

- అడుగంటిన కొమ్మమూరు కాలువ
- ముదురుతున్న వరినారు
- గత్యంతరం లేక దున్నేస్తున్న రైతులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కొమ్మమూరు కాలువలో నీరు అడు గంటడంతో రైతులు ఆందోళన చెందు తున్నారు. రోజు రోజుకు నీటి మట్టం తగ్గడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కొమ్మమూరు కాలువ పరిధిలో బాపట్ల, చీరాల, చినగంజాం ప్రాంతాల్లో లక్ష ఎకరాలకు పైగా వరి సాగు చేయాల్సి ఉంది. ప్రస్తుతం 60 శాతం మేర రైతులు పంట సాగు చేశారు. కొందరు రైతులు సెప్టెంబర్‌లో సాగు నీరు అందుతుందన్న ఆలోచనతో వరినారు

వరినారును దున్నేస్తున్న రైతు

పోశారు. ఆయిల్ ఇంజన్లతో నారును కాపాడుకున్నారు. ప్రస్తుతం నాట్లు వేయాల్సిన సమయం వచ్చింది. దీంతె కొమ్మమూరు కాలువ చివరి భూములకు సాగునీరందే పరిస్థితి లేకపోయింది. బాపట్ల, చీరాల, కారంచేడు, చినగంజాం ప్రాంత మాగాణి భూములకు నీటి సమస్య తలెత్తింది. వారం రోజుల క్రితం వరకూ వారబంధి పద్ధతిలో కొమ్మమూరు కాలువకు 800 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తూ వచ్చారు. ప్రస్తుతం కుంకలమర్రు లాకుల నుంచి దిగువకు నీటి మట్టం తగ్గిపోయింది. కారంచేడు నుంచి దిగువ నున్న మాగాణి భూములకు సాగు నీరందాలంటే 7 అడుగుల మేర నీరు రావాల్సి ఉంది.ఆ పరిస్థితి లేకపోవడంతో రైతులు కొమ్మమూరుపై ఉన్న ఇంజన్ల ద్వారా దిగువన ఉన్న పంట కాలువలకు నీరు ఎత్తిపోసి అక్కడ నుంచి పంట పొలాలకు మరో ఆయిల్ ఇంజన్ ద్వారా పంపింగ్ చేస్తూ వరి పైరును కాపా డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వరి పైరుకు సాగునీటి సరఫరాపై సందేహాలు ▸ 2లో

కొమ్మమూరు కాలువలో తగ్గిన నీటి ప్రవాహం

భూకుంభకోణంపై లోతుగా దర్యాప్తు

- నిందితులను గుర్తించాలి
- పోలీస్ అధికారులకు ఎస్‌పి మల్లికగర్గ్ ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నకిలీ డాక్యుమెంట్లు, స్టాంపుల కేసులపై దర్యాప్తు లోతుగా చేయాలని, నిందితులను గుర్తించాలని ఎస్‌పి మల్లిక గర్గ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్‌పి కార్యాల యంలో నకిలీ డాక్యుమెంట్లు, స్టాంప్స్ కేసులపై ప్రత్యేక దర్యాప్తు టీం అధికారులతో ఎస్‌పి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు నమోదైన 12 నకిలీ డాక్యుమెంట్స్, స్టాంప్స్ కేసులపై ప్రత్యేక దర్యాప్తు టీం అధికారులు ఆ కేసులకు సంబంధించిన సిడి ఫైల్స్ క్షుణ్ణంగా పలిశీలించాలన్నారు. ఈ కేసుల్లో పోలీసు, రెవెన్యూ, జిల్లా రిజిస్ట్రార్‌తో కలిసి సమన్వ యంతో లోతుగా దర్యాప్తు చేయాలన్నారు. స్థలాలు, వ్యవసాయ భూములపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, డికె పట్టాలు, మరణ ధృవీకరణ పత్రాలు, ఇతర పత్రాలను సంబంధిత కార్యాలయాలలో పరిశీలన చేసి వాటికి సంబంధించిన వాస్తవ యజమానులు, డాక్యుమెంట్లను గుర్తిం చాలన్నారు. స్థలాలపై నకిలీ డాక్యుమెంట్స్ ఎవరు సృష్టించారు, ఖాళీ స్టాంప్ పేపర్లు ఎంతమందికి అమ్మారు, వారికి ఉన్న లింకులను సాంకేతిక పరిజ్ఞానం

మాట్లాడుతున్న ఎస్‌పి మల్లిక గర్గ్

ఉపయోగించి గుర్తించాలన్నారు. పూర్తి సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేసి వారికి శిక్షలు పడేలా కషి చేయాలని ఎస్‌పి అధికారులను ఆదేశించారు. ఈ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్ పరిశీలన జరుగుతుందని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా బాధితులకు న్యాయం జరిగే విధంగా కషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి (క్రైమ్)ఎస్‌వి. శ్రీధర్ రావు, జిల్లా రిజిస్ట్రార్ టి.ఉపేంద్ర బాబు, సబ్ రిజిస్ట్రార్ రామకష్ణ, డిఎస్‌బి డిఎస్‌పి బి.మరియాదాసు, ఒంగోలు డిఎస్‌పి నారాయణస్వామి రెడ్డి, దర్శి డిఎస్‌పి అశోక్ వర్ధన్, కనిగిరి డిఎస్‌పి రామరాజు, సిట్ టీం సిఐలు, చీమకుర్తి డిప్యూటీ తహశీల్దారు సాయి శ్రీనివాస్, నాగులుప్పలపాడు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమోద్ పాల్గొన్నారు.

నిందితులందరినీ తేల్చమన్నాను

(మొదటిపేజీ తరువాయి)

స్పందిస్తూ.. కొందరు కావాలనే తనపై ప్రచారం చేస్తున్నారన్నారు. సిఎంఒ వద్ద ఉంటూ లేనిపోని చాడీలు చెబుతున్నారన్నారు. పైరవీలే వాళ్ల పనిగా ఉందన్నారు. అలాంటి పనులు తాను చేయలేమన్నారు. జనసేనలోకి వెళుతున్నాననే ప్రచారాలు అన్నీ వాళ్ల సృష్టేనన్నారు. ఎక్కడో ఉన్న వాళ్లతో మాట్లాడించడంలోనూ వారిపాత్రే ఉందన్నారు. పార్టీ మారాల్సిన అవసరం తనకు లేదన్నారు. ఒకవేళ మారాల్సి వస్తే చెప్పే వెళతానని, ఇందులో ఎవరికీ భయపడాల్సిన అవసరం కూడా తనకు లేదని స్పష్టం చేశారు. పార్టీ మారతారనే ప్రచారం తనకు రాజకీయంగా గిట్టని కీలకవ్యక్తులు చేసేదన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో తన జీవితంలో ఏనాడూ మాట్లాడలేదన్నారు. ఎక్కడికి వెళ్లయినా ఒట్టేసి చెబుతానని సవాలు విసిరారు. ఇప్పటికైనా ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. నిజాయతీగా రాజకీయాలు చేయాలని హితవుపలికారు. అధికారులు కూడా నకిలీస్టాంపుల వ్యవహారంలో ఎవరెవరున్నారో అందరినీ బయటకు తీయాలన్నారు. విచారణ సజావుగా చేయాలని కోరారు.

అదను దాటి.. నారు ముదిరి..

(మొదటిపేజీ తరువాయి)

తలెత్తడంతో వేలాది ఎకరాల్లో రైతులు వరిసాగుకు స్వస్తి చెప్పారు దీంతో వరినారు సాగు చేసిన రైతులు కొనేవారు లేక దమ్ము ట్రాక్టర్లతో దున్నేస్తున్నారు.

నారు దున్నేశా...

రామిశెట్టి గోవిందరావు,రైతు, స్వర్ణగ్రామం

ఐదు ఎకరాల్లో వరినారు సాగు చేశా. కొమ్మమూరు కాలువలో నీరు సరిపడా రానందున రైతులు వరి పైరు సాగుకు ఆసక్తి చూపడం లేదు. కొనేవారు లేక వరినారు ముదిరిపోతోంది. గత్యంతరం లేక నారు మొత్తాన్ని దమ్ము ట్రాక్టర్‌తో దున్నేశా. ఫలితంగా నష్టం తప్పడం లేదు.

త్రిపురాంతకం మండలంలో..

సురేష్‌కు మెజార్టీ దక్కేనా?

ప్రజాశక్తి-త్రిపురాంతకం

నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009వ సంవత్సరం యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వుడిగా ఏర్పడింది. అప్పటి వరకు జార్జి విద్యాసంస్థల అధినేత ఆదిమూలపు జార్జి శాసన సభ్యులుగా కావాలని రెండు మూడు పర్యాయాలు పోటీ చేసిన గెలవలేకపోయాడు. తన తండ్రి ఆశయాన్ని సాధించాలనే లక్ష్యంతో తన ఐఆర్ఎస్ ఉద్యోగానికి కూడా వదులుకొని 2009లో యర్రగొండపాలెం నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఘన విజయం సాధించాడు. తండ్రి సాధించలేనిది కుమారుడు సాధించాడని తన కుటుంబ సభ్యులతో పాటు నియోజకవర్గ ప్రజలు సంబరపడ్డారు. మొదటిసారి గెలవడంతో నియోజకవర్గంలో కొన్ని అభివృద్ధి పనులతో పాటు మంచి పేరు సంపాదించాడు. తర్వాత జరిగిన రాజకీయ పరిణామల దృష్ట్యా 2014లో సంతనూతలపాడు నుంచి పోటీ చేసి విజయం సాధించాడు. అనంతరం 2019లో జరిగిన ఎన్నికల్లో తిరిగి యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. అయితే వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ మోహన్‌రెడ్డి మంత్రి వర్గంలో సుస్థిర స్థానం సంపాదించి ఒకసారి విద్యాశాఖ, ప్రస్తుతం పురపాలక పట్టణాభివృద్ధి శాఖలో కొనసాగుతున్నారు. అయితే వైసిపి భజన బృందం మాటలు విని ఒక్కొక్క మండలంలోని వైసీపీయే మూడు పార్టీలోగా విడిపోయి మంత్రికి వ్యతిరేక కూటములు ఏర్పడ్డాయి. ఈయన రాష్ట్ర రాజకీయాలపై దృష్టి పెట్టి తన సొంత నియోజకవర్గంలోని గ్రూపు రాజకీయాలను పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా యర్రగొండపాలెం నియోజకవర్గంలో 5 మండలాలలో త్రిపురాంతకం మండలాన్ని విస్మరించాడని మండలంలోని ప్రజలు విశ్వసిస్తున్నారు. అంతే కాకుండా త్రిపురాంతకం మండలంలోని నాయకులకు పదవులు వరించకుండా, అభివృద్ధి పనులు చేయకుండా మండలాన్ని అన్ని విధాలుగా వెనుకబాటు తనానికి గురి చేశాడని అన్ని వర్గాల సామాన్య ప్రజల దగ్గర నుంచి పైస్థాయి నాయకుల వరకు వినిపిస్తున్న మాటలు. తన భజన బృందంతో ప్రస్తుత ప్రతి పక్ష నాయకుడు తన ఆర్థిక, అంగబలానికి సరితూగలేడని, గెలుపు తమదేనంటూ ఊహల్లో తెలిపోతున్నారు. మండలంలోని టీడీపీ నాయకులతో ప్రత్యేక్షంగాను, పరోక్షంగాను సంబంధాలు కలిగి ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వానికి సంబంధించిన సామాజిక వర్గం తనపట్ల అయిష్టంగా ఉన్నా గ్రూపులు సహితం ప్రభుత్వానికి ఓటు వేస్తారని మంత్రి సురేష్ ఆలోచనగా ఉన్నట్లు విశ్లేషకులు కొందరు చెపుతున్నారు. అయితే ఎస్సి నియోజకవర్గంలో 2 సార్లు గెలిచి మంత్రి పదవి సాధించిన సురేష్ తన సొంత నియోజకవర్గంలోని ఎస్సి నాయకులను విస్మరించడనే విమర్శలు ఉన్నాయి. గతంలో ఎస్సి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్‌లను, ఎంపిటిసిలకు అగ్రవర్ణ పెట్టుబడిదారులు తమ ధనాన్ని వారికి పెట్టుబడిగా పెట్టి గెలిపించుకొని గ్రామ స్థాయిలో మండల స్థాయిలో పెత్తనాన్ని చెలాయించేవారు. ప్రస్తుతం ఎస్సి, ఎస్టీ పంచాయతీ, ఎంపిటిసిలకు వీరి సొంత నిధులతో పోటీ పడి గెలిస్తే వారిని గుర్తించకుండా అగ్రవర్ణ పెట్టుబడిదారులు చెబితేనే మంత్రి సురేష్ పనులు, పదవులు ఇస్తున్నట్లు దళిత వర్గాలలో మంత్రి సురేష్‌పై బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దళిత నాయకులను అక్కున చేర్చుకొని నియోజకవర్గాల గ్రూపులు ఏకతాటిపై తీసుకొని వస్తే తప్ప ఆయన గెలవడం కష్టమని వైసిపి పార్టీకి చెందిన నాయకులు చెప్పికోవడం విశేషం.

ప్రభుత్వ చూపు పెద్దప్రాజెక్టుల వైపు

(మొదటిపేజీ తరువాయి)

సాగులోకి వస్తాయని తెలిపారు. నీటి వనరులు ఉన్నప్పటికీ రైతులకు నీరు అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని తెలిపారు. రైతుల ప్రాథమిక అవసరమైన నీటి కొరతను తీర్చడంలో ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. రైతులంతా ఏకమై ఐక్యతతో తమ హక్కులను సాధించు కోవాల్సిన సమయం ఆసన్నమైనదని తెలిపారు. ఎన్నికలకు ముందు మాత్రమే ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి ఆతర్వాత వాటి గురించి పట్టించుకోవడం లేదన్నారు. రైతులంతా ఏకమై పోరాటాల ద్వారా తమ హనులను సాధించు కోవాలన్నారు. సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్ బాబు, రైతు నాయకులు రేగుల వెంకటరావు, నాతని హనుమంతరావు, చిన్నపాటి హరిబాబు, బి.దశరథ వై.రవీంద్రబాబు కంచర్ల సురేష్ జయకృష్ణ, దేవ సహాయం పాల్గొన్నారు.

21న సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-పిసిపల్లి

ఈ నెల 21వ తేదీన సామాజిక తనిఖీ బహిరంగ సభ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరుగుతుందని ఎంపిడిఓ కె శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు సంబంధించి బహిరంగంగా ప్రజావేదికను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. కాబట్టి మండల ప్రజలు తమకు ఏమైనా ఉపాధి హామీ చట్టం ద్వారా చెల్లించాల్సిన బకాయిలు, బిల్లులు ఉంటే ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రజావేదికలో జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: BHEEMUNIPATNAM
O.S.509/2022

Between :
Chilukuri Radha ...Plaintiff
And
Muddana Padma & 2 others ...Defendants

SUMMONS

To,
D-1: Muddana Padma,
W/o. late Subba Rao, Hindu, aged about 53 years, R/at D.No.6/33-1, Opposite Mamata Hotel & Maddi Lakshmaiah Company, Medarametla, Prakasam District-523212.
D-2: Muddana Anusha,
D/o. late Subba Rao, Hindu, aged about 28 years, Rest-do-
D-3: Muddana Vijaya Kumar,
S/o. late Subba Rao, Hindu, aged about 26 years, Rest-do-

Please take notice that the above named plaintiff has instituted the above suit against all of you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **14-11-2023** for your appearance. Therefore, you are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **14-11-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
RAMBABU BACHINA,
M.P. MADHU
Advocates, Visakhapatnam.

విద్యార్థినికి అభినందనలు చెబుతున్న లెక్చరర్లు

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని అయితా రామయ్య శ్రేష్టి, గడ్డం వీరరాఘవయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల నర్సింగ్ విద్యార్థిని అండర్-17 స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ బాలికల జిల్లా జట్టుకు ఎంపికైనట్లు కళాశాల పీడీ కె.శంకరరావు తెలిపారు. నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న కల్లగుంట అనుష్క జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 28న ఒంగోలులో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున అనుష్క పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అనుష్కను కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, అధ్యాపకులు బుధవారం అభినందించారు. గీతం విద్యాసంస్థల అధినేత లక్ష్మణ్ అనుష్కకు నగదు బహుమతి అందజేశారు. జరుగుమల్లి పీడీ ఎన్‌టి ప్రసాదు క్రీడా దుస్తులు అందజేశారు.

నోటీసు
మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు
OS No : 2/2019

షేక్ మహమ్మద్ నిస్సార్ సుల్తానా మరియు ఇతరులు ..... వాదులు
మరియు
గుంజి సురేష్ బాబు మరియు 19 మంది ఇతరులు .... ప్రతివాదులు

To
D12) షేక్ రఫీ
తండ్రి కాలేషావలి, 2nd లైన్ గోపాల్ నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా

పై దావాలో ఎన్ని పర్యాయములు మీ అడ్రస్ కు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా సమన్లు పంపిననూ అవి తిరస్కరణ అయినవి. సమన్లు జారీ జరిగి ఉండనందున ఈ ప్రకటన ద్వారా కోర్టు వారి ఉత్తర్వులతో తెలియజేయునది ఏమనగా తేది 02-11-2023 న ఉదయం 10:30 కు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని హాజరు కావలసినది లేనియెడల మీ పరోక్షములో దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది 02-11-2023 ఇట్లు
ఆళ్ల హరిబాబు
అడ్వకేట్,ఒంగోలు

నోటీసు
మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో
A.S.No: 49/2022

చిల్లర దేవసేన .... అప్పిలెంట్
వర్సెస్
చిల్లర సుబ్బలక్ష్మి(డైడ్) వగైరాలు ...రెస్పాండెంట్లు

To
R1) చిల్లర సుబ్బలక్ష్మి (డైడ్)
R2) తల్లాప్రగ్గడ రామ తారకం తండ్రి శ్రీరామమూర్తి, హిందు, వయస్సు 65 సంవత్సరాలు
R3) తల్లాప్రగ్గడవిజయ మాధవి తండ్రి రామ తారకం, హిందు, వయస్సు 42 సం
R4) తల్లా ప్రగ్గడ శ్రీరామకుమార్ తండ్రి రామతారకం, హిందు, వయస్సు 30 సంవత్సరాలు
పై వారందరి చిరునామా డోర్ నెంబర్ : 35-4-75 సీతారామపురం హిల్‌కాలనీ, ఒంగోలు

పై అప్పీలులో మీకు అప్పిలు నోటీసు పంపించిననూ మీరు తీసుకొనకుండా ఉన్నందున కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు పంపించమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కనుకపై అప్పీలుతే:07-11-2023 కి వాయిదా ఉన్నది ఆరోజు ఉదయం 10:30 కి పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లెని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకునేది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
గుడ్లదొన చంద్రశేఖర్
అప్పిలెంట్ తరపు న్యాయవాది
ఒంగోలు

కోర్టు నోటీసు
In the court of the Principal Senior Civil Judge at:: Bapatla.
S.O.P.No.104 /2023.

Between:
1) Donthineni Srinivas.
2) Rayipudi Sridevi ....Petitioners
Versus
Mudraboyina Srinu ....Respondent.

పై నెంబరులో పిటీషనర్స్ తల్లి గారు అయిన ఝాన్సీలక్ష్మి రెస్పాండెంట్ అయిన ముద్రబోయిన శ్రీనుకు ప్రామిసరీ నోటు ద్వారా రు. 70,000/- ఇచ్చియున్నారు. సదరు ఝాన్సీ లక్ష్మిగారు చనిపోయినారు. చనిపోయిన దరిమిలా పిటీషనర్స్ ఇరువురు ఆమెకు వారసులు అయి ఉన్నారు. బాకీ వసూలు నిమిత్తం శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో దావా ధాఖలు చేయవలసిన అవసరము అయి యున్నది. ఆ దావా ధాఖలు చేసుకొనుటకు వారసత్వపు సర్టిఫికెట్టు కొరకు **Succession O.P.No.104/2013** బాపట్ల ప్రిన్సిపల్ సీ నియర్ సివిల్ జడ్జ్ కోర్టులో దాఖలు చేసుకొని యున్నారు. సదరు వాయిదా ది.30-10-2023 వ తేదీకి వాయిదా వేసి యున్నారు. ఎవరైనా ఎటువంటి అభ్యంతరములు ఉండి ఉన్న యెడల శ్రీకోర్టుకు హాజరు అయిమీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పిటీషనర్స్ కోరిన విధముగా శ్రీ కోర్టువారు పరోక్షముగా తీర్మానించేదరని తెలియ జేయటమైనది.

వాయిదా తేది: 30-10-2023.
వాది తరపు అడ్వకేటు,
Y. SATISH RAJA,
G. SRI HARI RAO, ADVOCATES
BAPATLA.

మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్టు

- వివాహేతర సంబంధమే కారణం
- కేసు వివరాలు వెల్లడించిన బాపట్ల డిఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల

కర్లపాలెం మండలం తుమ్మలపల్లి గ్రామ శివారు తిమ్మరాజు కాలువలో గుర్తు తెలియని మహిళ చనిపోయిన సంఘటనలో నిందితుడు యారం బాబురావును పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. బాపట్ల డిఎస్‌పి టి.వెంకటేశులు వెల్లడించిన వివరాల ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 5న కర్లపాలెం మండలం పెద గొల్లపాలెం గ్రామపంచాయతీ శివారు గాంధీనగర్‌కు చెందిన పందర బోయిన లక్ష్మి(45) తిమ్మరాజు కాలువలో అనుమానాస్పదంగా మృతి చెందింది. మహిళ మృతిపై గ్రామ వీఆర్వో కర్లపాలెం పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు కర్లపాలెం ఎస్.ఐ శివయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మృతి చెందిన లక్ష్మి ఆరేళ్ల క్రితం భర్తతో విడిపోయింది. కర్లపాలెం మండలం,

వివరాలు వెల్లడిస్తున్న డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐ

యారంవారిపాలెం గ్రామానికి చెందిన యారం బాబూరావుకు మృతురాలికి మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన ఏడుకొండలుకి, లక్ష్మికి మధ్య పరిచయం ఏర్పడి వాళ్ళిద్దరూ కలసి బాబురావుకి తెలియకుండా పనులకు వెళుతుండటంతో లక్ష్మిపై కక్ష పెంచుకున్న బాబురావు ఆమెను ఎలాగైనా హతమార్చాలనే ఉద్దేశంతో ఈఏడాది సెప్టెంబర్ 4న ఆమెను తిమ్మరాజు కాలువ కట్ట వద్దకు తీసుకుని వెళ్ళి చేతులతో కొట్టి, కాలువలో పడేసి, చంపైసి అదే కాలువలో పడేసి వెళ్ళిపోయినట్లు నిందితుడు అంగీకరించినట్లు డిఎస్‌పి తెలిపారు. బాపట్ల రూరల్ సీఐ వేణుగోపాలరెడ్డి నిందితుడు బాబురావును ఈనెల 17న అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. ఎటువంటి ఆధారాలు లేని కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన బాపట్ల రూరల్ సిఐ వేణుగోపాలరెడ్డి, కర్లపాలెం ఎస్ఐ శివయ్య, కర్లపాలెం పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్‌పి వకుల్‌జిందాల్ అభినందించారు.

ఈదర హరిబాబు

ఆమంచి శ్రీనివాసరావు

ఉమ్మడి జిల్లా నేతలకు జనసేనలో కీలక పదవులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలకు జనసేన పార్టీలో కీలక పదవులు వచ్చాయి. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నూతనంగా నియమించిన కమిటీలో ఉమ్మడి ప్రకాశం జిల్లా, ఒంగోలు వాసి, మాజీ శాసన సభ్యులు, మాజీ జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబుకు పార్టీలో క్రియాశీలక సభ్యుల శిక్షణ విభాగం చైర్మన్ గా నియమితులైయ్యారు. చీరాల వాసి ఆమంచి శ్రీనివాసరావు (స్వాములు) రాష్ట్ర కార్యదర్శిగా నియమితులు అయ్యారు. ఉమ్మడి జిల్లావాసులు ఇద్దరికి జనసేనలోకి కీలక పదవులు రావడంపై జనసేన పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. జనసేన ఒంగోలు నగర అధ్యక్షులు, 38 డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ ఇరువురికి అభినందనలు తెలిపారు.

అక్రమంగా లారిలో తలరిపోతున్న ఇసుక

అక్రమంగా ఇసుక తరలింపు

ప్రజాశక్తి-కొండపి

నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో నుండి తరలిపోతున్న ఇసుక అక్రమంగా తరలిస్తున్నారా.. లేక సక్రమమంగా తరలిస్తున్నారా.. అనే విమర్శలు మండలంలో బారీగా వినిపిస్తున్నాయి. కొండపి కేంద్రంగా పాలేటి నుంచి బారి స్థాయిలో టిప్పర్లు, టాక్టర్లు ద్వారా పదులు సంఖ్యలో ప్రతి నిత్యం ఇసుక తరలిపోతుంది. కొందరు జగనన్న నివాస గృహాల పేరుతో ఇసుకను తరలించి ట్రక్కు రూ.3వేల నుంచి రూ.4వేల వరకు అమ్మకాలు సాగిస్తున్నట్లు సమాచారం దీనిపై పర్యవేక్షణ చేయాల్సిన శాఖ నామమాత్రపు తనిఖీలు నిర్వహించడంతో ఇసుక తరలింపులు మూడు పూవ్వులు, ఆరు కాయలుగా తరలిపోతుంది. సెబ్ అదికారులు ఇసుక తరలింపులపై నిఘా ఏర్పాటు చేసి అదుపులోకి తీసుకొన్న అక్రమ ఇసుక ట్రాక్టర్లపై సంబందించిన యజమానులపై కఠినమైన చర్యలు లేని కారణంగానే ఇసుక తరలింపులు ఏదేచ్ఛగా సాగుతున్నాయని బహిరంగంగానే ప్రజలు విమర్శింస్తున్నారు. అధికారులు స్పందించి అక్రమ ఇసుక తరలింపులను ఆపివేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

శ్మశానవాటికకు స్థల కేటాయింపు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని 10వ బ్లాకులో 25వేల మందికి పైగా హిందువులు నివాసం ఉంటున్నారని, అక్కడి ప్రజల విజ్ఞప్తి మేరకు పెద్ద నాగులవరం రోడ్డులో ఎకరం భూమిని శ్మశాన వాటిక కోసం కేటాయించేందుకు కృషి చేస్తానని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సోదరుడు, వైసిపి నియోజకవర్గ నాయకుడు కుందురు కృష్ణమోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. నాగులవరం రోడ్డులోని కాపు సంఘం సత్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్‌రెడ్డిని కాపు సంఘం నాయకులు ఇనుపకోళ్ళ మస్తాన్, రాజా రమేష్, బాలకష్ణ, రఘుపతి శివ, పివి కష్ణారావు, లక్ష్మణ్, సతీష్ సత్కరించారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఓటర్ల జాబితా ప్రచురణకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో ఓటర్ల జాబితా ప్రచురణకు రాజకీయ పార్టీల ప్రతి నిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్లుగా నమోదు చేసుకున్న అర్జీలు విచారణ జరిపి ఓటర్ల జాబితా నమోదు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ నెల 27న ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ జరుగుతుందన్నారు. జిల్లాలో ఇ.వి.ఎం గోడౌన్ మొదటి స్థాయి తనిఖీ నిర్వహిస్తారన్నారు. రాజకీయ పార్టీల ప్రతి నిధులు పరిశీలించకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కె.కోటేశ్వరరావు

పార్టీ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

బి.ఎస్.పి,కె.రామకష్ణ బి.జె.పి,ఎం.కోటేశ్వరరావు సి.పి.ఐ (ఎం),డి.రవి ఐ.ఎన్. సి,బి.అఖిల్ టి.డి.పి, ఐ.మాల్యాద్రి వై.ఎస్.ఆర్.సి.పి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

20న ఎంఆర్‌పిఎస్ సదస్సు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న గుంటూరు అంబేద్కర్ భవన్లో ఎమ్మార్పీఎస్ సదస్సు జరుగుతుందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కోకన్వీనర్ నన్నేపాముల నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక బౌద్ధ స్తూప ఆవరణలో బుధవారం కరపత్రాలు ఆవిష్కరించారు. గత 30ఏళ్ల క్రితం మాదిగలు ఏ రీతిలో ఉన్నారో నేటికీ అదే రీతిలో ఉన్నారని అన్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ మాదిగల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. ఎస్సీ రిజర్వేషన్ పూర్తిగా అనుభవిస్తున్న మాలలకు పెద్దపీట వేసి మాదిగలను సామాజికంగా, రాజకీయంగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. 30ఏళ్ల నాడు ఎస్సీ ఎమ్మెల్యేలు సంఖ్య 39ఉండగా దానిలో 30మంది మాలలు 9మంది మాదిగలు ఉండేవారని, ఎంపీల సంఖ్య 6ఉండగా మాలలు 5, మాదిగలు ఒకటి మాత్రమే ఉన్నారన్నారు. సంక్షేమ పథకాలలో కూడా 90శాతం మాలలు, 10శాతం మాదిగలు వారి ఉప కులాలు మాత్రమే అనుభవిస్తూ ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 30ఏళ్ల తర్వాత విభజన ఆంధ్ర ప్రదేశ్‌లో ఎమ్మెల్యేలు సంఖ్య 29ఉండగా అందులో మాలలు 21మాదిగలు 8మంది మాత్రమే ఉన్నారని అన్నారు. ఎంపీల సంఖ్య నాలుగు ఉండగా మాలలు మూడు, మాదిగలు ఒకటి మాత్రమే ఉండటం ఆందోళనకరమన్నారు. 30ఏళ్లుగా మాదిగలను అన్ని రాజకీయ పార్టీలు నమ్మించి మోసం చేస్తున్నాయని అన్నారు. మాదిగ జాతి విద్య, ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాలలో అభివృద్ధిని అడ్డుకుంటూ స్వార్ధపర నిర్ణయాలతో మాదిగ జాతికి జరిగిన అన్యాయపు కోటాలను ఛేధిస్తూ యావత్తు మాదిగ జాతిని యువకులు, విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకులను సమీకరించి ఎస్సీ వర్గీకరణతో సమగ్ర సంక్షేమ రాజకీయ వాటాల సాధన కోసం, సమాన హక్కులకై పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో జరిగే మాదిగల సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఎస్సీ జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వారికి అందే విధంగా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ఏటుకూరి విజయ్ కుమార్, కోన శ్రీనివాసరావు, సురేష్ బాబు, కళాకారురావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ రంజిత్ బాషా

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-చుండూరు, బాపట్ల జిల్లా

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. బుధవారం చుండూరు మండలం తొట్టెంపూడి గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ముందులు ఇస్తారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఓ.పి ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వైద్య పరీక్షలు నిర్వహించే మెడికల్ ల్యాబ్ ను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, ఎంపీడీఓ సుగుణమ్మ, తహసీల్దార్ డి.కనక దుర్గ,వైద్యులు డాక్టర్ ఇందిరా ప్రియ దర్శని, డాక్టర్ జ్యోతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి

కంభం చెరువును అభివృద్ధి చేయటంలో నిర్లక్ష్యం ఎందుకు ? : ముత్తుముల అశోక్ రెడ్డి

ప్రజాశక్తి-కంభం రూరల్

దేశానికి వెన్నుముక అయిన రైతాంగానికి న్యాయం చేస్తానని సంక్షేమాన్ని అందిస్తానని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి గద్దెనెక్కిన మొదటి రోజు నుంచే రైతుల వెన్ను విరిచారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ కంభం మండలం చిన్న కంభం గ్రామంలో ఏర్పాటు చేసిన బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గ్రామంలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలను మహిళలకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి సంక్షేమం జరిగిందని వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అరాచకాలు దుర్మార్గాలతో పాలన కొనసాగించారన్నారు. రైతాంగానికి ఉపయోగపడే కంభం చెరువును అభివృద్ధి చేయటంలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడాన్ని తీవ్రంగా ఖండించారు. రైతాంగానికి మేలు చేస్తానని అధికారంలోకి వచ్చి రైతులకు వెన్నుపోటు పొడిచిన జగన్ ప్రభుత్వాన్ని రైతాంగ సోదరులంతా ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంభం మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లికార్జున, క్లస్టర్ ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గోన చెన్నకేశవులు, యూనిట్ ఇంచార్జ్ సయ్యద్ ఖమర్, గ్రామ పార్టీ అధ్యక్షులు అలవాల ప్రసాద్, బూత్ ఇంచార్జ్ మారబత్తుని చంద్రశేఖర్, స్థానిక నాయకులు షేక్ అన్వర్ హుస్సేన్, పందనబోయిన తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి కరపత్రాలను పంపిణి చేస్తున్న అశోక్ రెడ్డి

కలెక్టర్ ఆదేశాలతో కదలిన యంత్రాంగం

- 4999క్యూబిక్‌లకు అనుమతితో 1లక్షకుపైగా త్రవ్వకాలు
- కావూరివారిపాలెంలో మైనింగ్, రెవిన్యూ అధికారుల సర్వే
- అక్రమ త్రవ్వకాల జరిగినట్లు గుర్తించిన అధికారులు
- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలన్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని కావూరివారిపాలెం పంట పొలాల్లో ఇసుక అక్రమ రవాణా ఆపాలని కోరుతూ స్పందన కార్యక్రమంలో కలెక్టర్ రంజిత్ భాషకు రైతుల పోరాట కమిటీ నాయకులు ఫిర్యాదు చేశారు. రైతుల పిర్యాదుతో కలెక్టర్ మైరైన్, రెవెన్యూ అధికారులను ఇసుక తవ్వకాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో మైనింగ్, రెవెన్యూ యంత్రాంగం కదిలింది. కావూరివారి పాలెం రైతుల పొలాలలో రైతుల పోరాట కమిటీ నాయకుల ఆధ్వర్యంలో పొలాలో త్రవ్విన ప్రాంతాలను రోవర్లతో మైనింగ్ సర్వేయర్ కె భాస్కర్‌రెడ్డి, మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ రామకుమార్, విఆర్వోలు నాగలక్ష్మి, సుబ్బారావు ఇతర అధికారులు బుధవారం సర్వే నిర్వహించారు. ఉదయం 11గంటల నుండి ప్రారంభమైన సర్వే సాయంత్రం 6గంటల వరకు కొనసాగింది. రైతుల భూములన్ని పరిశీలించారు. నివేదన తయారు చేశారు. తమ భూములలో అధికార పార్టీ నాయకుల అనుచరులు అధికారు అండతో గత కొంతకాలంగా ఇసుక అక్రమ తవ్వ కాలు జరుగుతూనే ఉన్నాయని అన్నా రు. తాము ఎన్ని సార్లు అడ్డుకునే ప్రయత్నాలు చేసినప్పటికే బెదిరింపులకు పాల్పడ్డారని

ఇసుక తవ్వకాలపై సర్వే చేస్తున్న అధికారులు

ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని అనుమతులు ఉన్నాయంటూ యధేశ్చగా అక్రమంగా రవాణా కొనసాగిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా రైతు పోరాట కమిటీ నాయకులు మాట్లాడు తూ త్రవ్వకాలు జరపటం చట్టరీత్యా నేరమని అన్నారు. సాగు భూములలో మైనింగ్ అనుమతులు పేరుతో ఇష్టాను సారంగా త్రవ్వకాలు జరిపటంతో భూమిలో ఊట లేక రైతుల పంటకు నీరు లేక ఎండిపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. తక్షణమే ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపివేసి రైతులకు న్యాయం చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుల పోరాట కమిటి నాయకులు పి కొండయ్య, అంకమ్మరావు, శ్రీనివాసరావు, బుల్లి వెంకయ్య, రాజశేఖర్, ప్రతాప్, పోలిరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

తక్షణమే చర్యలు తీసుకోవాలి
సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

రైతుల భూముల్లో ఇసుక అక్రమ త్రవ్వకాలు జరుపుతున్న వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. ఆ ప్రాంత రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అధికారులు సర్వే నిర్వహించారని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు సర్వే చేశారు. సర్వేలో 4999క్యూబిక్ మీటర్లలకు మైనింగ్ అధికారులు అనుమతి ఇవ్వగా సుమారు 1లక్ష20వేల క్యూబిక్ మీటర్లకుపైగా త్రవ్వకాలు జరిగినట్లు గుర్తించారు. తక్షణమే త్రవ్వకాలు జరిపినవాళ్ళ, వారికి సహకరించిన వారందరపై చట్టపరమైన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేకుంటే రైతులకు అండగా ఆందోళన చేయాల్సి వస్తుందని పభ్రుత్వాన్ని హెచ్చరించారు.

జెవివి చెకుముకి పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెవివి నేతలు

జెవివి చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

వెదుళ్ళపల్లి చైతన్య భవన్‌లో చెకుముకి సైన్స్ సంబరాలు 2023గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెవివి రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ జెవివి ప్రజాసైన్స్ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుక విభిన్న కార్యక్రమాలను గత 35సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు. ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనలను, సమకాలీన అంశాలపై శాస్త్రీయ అధ్యయనాన్ని కొనసాగించేందుకు ఊరూరా జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రత్యేకించి 8, 9, 10తరగతుల విద్యార్థుల కోసం చెకుముకి సైన్స్ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుత దసరా సెలవులు అనంతరం రాష్ట్రంలోని అన్ని హై స్కూలలో ప్రధానోపాధ్యాయ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 18న, మండల స్థాయిలో నవంబర్ 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న, రాష్ట్ర స్థాయిలో 2024 జనవరి 27, 28తేదీలలో జరుగుతాయని తెలిపా రు. కార్యక్రమంలో అమలాపురం వెంకటేశ్వరరావు, షేక్ సుభాని, ఆసోది శంకర్, ఉప్పాల రమేష్, మిరియాల మరి యబాబు, లక్ష్మారెడ్డి, నారాయణ, గోపికృష్ణ, లోకేష్ పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి

పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. స్థానిక మసీద్ సెంటర్లో జరుగుతున్న సిమెంట్ కల్వర్టు పనులు, 31వ వార్డులో పార్క్ అభివృద్ధి పనులను ఆయన బుధవారం పరిశీలించారు. పనుల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పార్కు పనులు త్వరితగతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డాక్టర్ అమృతపాణి, సల్లూరి అనిల్, మునిసిపల్ డిఈ ఐసయ్య, ఏఈ కట్టా రవి పాల్గొన్నారు.

గణిత శిక్షణలో మాట్లాడుతున్న ఇంజనీర్ కెవల్ కాంతారావు

గణిత శిక్షణా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

మండలంలోని గంగవరం బాలల విద్య విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గణిత శిక్షణా శిబిరాన్ని హైదరాబాదుకు చెందిన రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు కెవల్ కాంతారావు బుధవారం ప్రారంభించారు. మంచాల రంగయ్య, రమణమ్మ కళ్యాణ మండపంలో తంగా అంజయ్య మాష్టారు స్మారకార్థం 9, 10తరగతుల విద్యార్థులకు ఈ శిక్షణా ఎంతో దోహదపడుతుందని అన్నారు. తొలుత అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎవి సుబ్బారావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ లెలిన్, గణిత ఉపాధ్యాయులు షేక్ బడేసా, సిఐటియు రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు, సిపిఎం చీరాల కార్యదర్శి ఎన్ బాబూరావు, సైన్స్‌టీచర్ టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉమ్మడి ప్రకాశం ఖోఖో బాలురు జట్టు ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 20నుండి 22వరకు చిత్తూరు జిల్లా ఎందమర్రి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి 42వ ఖోఖో పోటీలలో పాల్గొనేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలుర జట్టును ఎంపిక చేశారు. గత 20రోజులుగా పంగులూరులోరి మాగుంట సుబ్బరామిరెడ్డి, మరియు బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణ శిబిరం నిర్వహించినట్లు రాష్ట్ర ఖోఖో అకాడమీ కార్యదర్శి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేకల సీతారామిరెడ్డి మంగళవారం తెలిపారు.రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల్లో ఈ క్రింది క్రీడాకారులు పాల్గొననున్నారు. పంగులూరుకు చెందిన వై సుధీర్, జి నాని, బి వినయ్ కుమార్, సి బాజీ బాబు, యు సిద్ది ప్రసాద్, జి ప్రవీణ్, ఎస్ మహేష్ బాబు, ఎల్ వీరేంద్ర, ఎన్ భరత్ కుమార్, సిహెచ్ గణేష్, ఎం మంత్రునాయక్, ఎస్‌కె భాష, అమ్మనబ్రోలుకు చెందిన ఎన్ సాలెం రాజు, ఎండ్లూరిపాడుకు చెందిన పి గోపి, పుల్లలచెరువుకు చెందిన కె వెంకటరావు, చిన్నగంజాంకు చెందిన ఎ మనోహ్ కొరెవ్, పోలిరెడ్డిపాడుకు చెందిన టి లోకేష్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఖోఖో జట్టు

బాలుర జట్టు వివరాలను ఖోఖో జిల్లా కార్యదర్శి భవనం కాశీవిశ్వనాథరెడ్డి తెలిపారు. జట్టుకు రూ.25వేల ఖరీదు చేసే క్రీడా దుస్తులను ఐలవరపు హనుమంతరావు, పేరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఐలవరపు రామచంద్రరావు, జీడిమల్ల శకుంతల బహుకరించారు. జట్టుకు కోచ్ డిఎల్ రెడ్డి, ఓఎస్‌ఎ ప్రకాశం జిల్లా మేనేజర్‌గా యు గణేష్, షేక్ అలీనవాజ్ వ్యవహరిస్తారని మోడల్ స్కూలు పిడికె రామారావు తెలిపారు. ఈ క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమంలో చిలకలూరిపేట మున్సిపల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, చిలకలూరిపేట ఆగ్రో కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ తీయ్యగూర రమణారెడ్డి పాల్గొన్నారు.

గుండ్లకమ్మ పరివాహక ప్రాంతంలో పరిశీలన

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణ సమీపంలోని గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతంలో అభివృద్ధి చేసేందుకు అధికారులు బుధవారం పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి కొంత నిధులు ఉపయోగించుకొని బ్రిడ్జికి ఉత్తర, దక్షిణ వైపు గల కొంత ప్రాంతాన్ని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు తాసిల్దార్‌తో కలిసి ఆ ప్రాంతాన్ని కమిషనర్ శ్రీనివాసులు పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాంతంలో కొంత గుండ్లకమ్మ నీరు అధికంగా వచ్చిన తట్టుకునే విధంగా రాతి నిర్మాణం చేపట్టి బ్రిడ్జి సమీపంతో పాటుగా నర్రవారిపాలెం సమీపంలో కూడా కొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధితో గుండ్లకమ్మ మధ్య ప్రాంతంలో డంపింగ్

గుళ్లకమ్మ పరివాహక ప్రాంతం పరిశీలిస్తున్న అధికారులు

నివారణ జరుగుతుందని తెలిపారు. పురపాలక సంఘానికి కేటాయించిన పాత తాసిల్దార్ కార్యాలయాన్ని కూడా కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అనారోగ్యంతో టిడిపి నాయకుడు కుర్ర మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు (అమృతలూరు)

మండలంలోని ఎడవూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కుర్ర నారాయణ (75) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోవాడ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కావూరు సత్యనారాయణ కుమారుడు వాసుబాబు (27) అనారోగ్యంతో మృతి చెందగా యువకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి

టిడిపి కార్యకర్తకు నివాళి అర్పిస్తున్న నక్కా ఆనందబాబు

కుటుంబాలకు సంతాపం సానుభూతిని తెలిపారు. ఇరు కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

గ్రంథాలయంలో విద్యార్థుల పుస్తక పఠనం

విద్యార్థుల ఇష్టంతో చదవాలి

ప్రజాశక్తి - చీరాల

చదవటం మాకు ఇష్టం కార్యక్రమం స్థానిక శాఖా గ్రంథాలయంలో బుధవారం నిర్వహించినట్లు గ్రంథపాలకురాలు ధనమ్మ తెలిపారు. దసరా సెలవులు సందర్భంగా చదవడం మాకిష్టం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చదవడం ద్వారా విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. విద్యార్థులతో నీతి కథలు, చదివించి వారి చేత మరల కథలు చెప్పిస్తున్నామని అన్నారు. పిల్లల ఉత్సాహం మేరకు బాటిల్ గేమ్, ఒంటికాలు మీద నిలబడడం వంటి ఆటలు ఆడించామని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను గ్రంథాలయాలకు అలవాటు చేయాలని కోరారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎంఇఒ వెంకటేశ్వరరావు

బాలికా సంరక్షణపై సదస్సు

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమూరు పంచాయితీ కార్యాలయం వద్ద బుధవారం బాలికల చైతన్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఇఒ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాలికలను చదువుల్లో చైతన్యవంతులు చేసేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలకు అవసరమైన పదకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. చదువుల్లో ముందుకు తీసుకు వెళ్లేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బాల్యవివాహాల నిరోధానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేస్తుందన్నారు. సంస్థ ప్రోగ్రాం మేనేజర్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికల్లో చైతన్య తీసుకొచ్చేందుకు తమ సంస్థ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. సమాజ అభివృద్ధికి బాలికల పాత్ర కీలకమైనదని అన్నారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూపతిరెడ్డి, ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రమణ పాల్గొన్నారు.

బిల్లులు రాక.. అప్పులు తీరక

- ప్రభుత్వ భవనాలకు మంజూరు కాని బిల్లులు
- అసంపూర్తిగా నిలిచిపోయిన పనులు
- పట్టించుకోని అధికారులు
- బిల్లుల కోసం నాయకుల ఎదురు చూపు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థకు రూపకల్పన చేసింది. అందులో భాగంగా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు,ఆరోగ్యకేంద్ర భవనాలు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, డిజిటల్ లైబ్రరీల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లుగా ప్రకటించింది.

టిడిపి ప్రభుత్వ హయాం చివరి కాలంలో చేపట్టిన పలు పనులకు సంబంధించిన బిల్లులను వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత నిలుపుదల చేసింది. అప్పటికే ఇబ్బందుల్లో ఉన్నకాంట్రాక్టర్లు నూతన ప్రభుత్వ భవన నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రాలేదు. దీంతో భవన నిర్మానాలను నామినేషన్ పద్ధతిపై అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నేతలు చేపట్టారు. తమ ప్రభుత్వ హయాంలో తమ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసినట్లు ఉంటుందని, కొంతమేర ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని నేతలు భావించారు. వడ్డీకి అప్పులు తెచ్చి మరి భవన నిర్మాణాలు ప్రారంభించారు.ప్రారంభంలో ఒక బిల్లు మాత్రమే మంజూరైంది. తరువాత ఏడాదిన్నర కాలం పాటు బిల్లులు మంజూరు కాలేదు. దీంతో భవన నిర్మాణ పనులు నిలచిపోయాయి. కొన్ని భవనాలు పునాదుల నుంచి బేస్‌మెంట్ వరకు, మరి కొన్ని గోడల వరకూ నిర్మాణాలు చేశారు. ఆర్థిక స్థోమత ఉన్నవారు శ్లాబులు వేశారు. అనంతరం బిల్లులు రాకపోవడంతో పనులు నిలపివేశారు.

బాపట్ల జిల్లాలోని అద్దంకి,పర్చూరు నియోజకవర్గాల్లో ప్రభుత్వ భవనాలు అధికంగా మంజూరయ్యాయి. అద్దంకి నేతలు బిల్లులతో సంబంధం లేకుండా పనులు పూర్తి చేశారు. పర్చూరులో కూడా అత్యధికంగా భవన నిర్మాణాలు చేపట్టారు. వైసిపి ఇన్‌ఛార్జి మార్పుతో పనులు నిలిచిపోయాయి. బిల్లులు మంజూరు కాని కారణంగా భవన నిర్మాణాలు నిలిచినట్లు తెలుస్తుంది. మొత్తం 85 సచివాలయాలకు గాను 53 భవనాల నిర్మాణాలు చేట్టారు. అందులో 9 మాత్రమే పూర్తి అయ్యాయి.రైతు భరోసా కేంద్ర భవనాలు 97 మంజూరు కాగా 22 భవనాల నిర్మాణాలు చేపట్టారు. 3 భవనాల నిర్మాణం మాత్రమే పూర్తి చేశారు.78 ఆరోగ్యకేంద్ర భవనాలకు గాను 21 భవనాల నిర్మాణాలు చేపట్టారు. ఒకేఒక భవన నిర్మాణం పూర్తి చేశారు. చీరాల నియోజకవర్గంలో భవన నిర్మాణ పనులు చేపట్టిన నేతలకు పెట్టుబడి పెట్టే ఆర్థిక స్థోమత లేక పోవడంతో భవన నిర్మాణ పనులు అరకొరగానే సాగాయి.సచివాలయాలు 9 రైతు భరోసా కేంద్రాల భవనాలకు గానూ 5 మాత్రమే పూర్తి అయ్యాయి.ఆరోగ్యకేంద్ర భవనాలు నిర్మాణం ఒక్కటి కూడా పూర్తి కాలేదు. అన్ని నియోజక వర్గాల్లో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలు రద్దుల పద్దులో చేరాయి.

ఆరోగ్యకేంద్ర భవనాలు ఇలా..

నియోజకవర్గం	మంజూరైనవి	పనుల ప్రారంభించినవి	పూర్తైనవి
అద్దంకి	77	42	19
బాపట్ల	41	24	4
చీరాల	36	13	0
పర్చూరు	78	21	1
రేపల్లె	63	26	3
వేమూరు	48	25	6

రైతు భరోసా కేంద్ర భవనాలు ఇలా...

నియోజకవర్గం	మంజూరైనవి	పనులుప్రారంభించినవి	పూర్తైనవి
అద్దంకి	85	61	32
బాపట్ల	15	6	3
చీరాల	39	13	5
పర్చూరు	87	22	3
రేపల్లే	39	16	2
వేమూరు	50	22	11

గ్రామ సచివాలయ భవనాలు ఇలా..

నియోజకవర్గం	మంజూరైనవి	ప్రారంభించినవి	పూర్తైనవి
అద్దంకి	88	74	37
బాపట్ల	47	38	23
చీరాల	39	25	9
పర్చూరు	85	53	9
రేపల్లే	72	50	13
వేమూరు	70	43	24

మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ మాధవరావు

ఆరోపణలు రుజువు చేయండి

డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

తనపై టిడిపి నాయకుడు ఎద్దు శశికాంత్ భూషణ్ చేసిన భూ ఆక్రమణల ఆరోపణలను రుజువు చేయాలని, రుజువు చేస్తే టిడిపి నాయకులు ఏం చెప్పినా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, రుజువు చేయలేకపోతే శశికాంత్ భూషణ్ రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఒంగోలు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు డిమాండ్ చేశారు. స్థానిక రాజీవ్‌నగర్‌లోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను రాజీవ్ నగర్‌లో బ్రాహ్మణుల స్థలం ఆక్రమించానని టిడిపి నేతలు చెబుతున్నారని, తాను నగరంలో ఎక్కడైనా అంగుళం భూమి ఆక్రమించినట్లుగా రుజువు చేయాలని డిమాండ్ చేశారు. నిరాధరమైన ఆరోపణలు చేయడం సబబుకాదని హితవు పలికారు. ఆధారాలతో ఆరోపణలు చేస్తే ఎవరైనా హర్షిస్తారని తెలిపారు. టిడిపి నేతలు చెబుతున్న రాజీవ్ నగర్ స్థలం కోర్టు కేసులో ఉందన్నారు. టిడిపి నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. స్థాయి మరచి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిపై అవాకులు చవాకులు పేలుతున్నారని, ఆరోపణలు చేసే ముందు వారి స్థాయి ఏంటో తెలుసుకోవాలని సూచించారు. కనీసం వార్డు మెంబర్లుగా కూడా గెలవని వారు బాలినేనిని విమర్శించడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విలేకర్ల సమావేశంలో

జీవన్ హత్య కేసులో భార్యకు ఉద్యోగం

రూ.8.25 లక్షల రిలీఫ్ మంజూరు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉత్తర్వులు చూపుతున్న నీలం నాగేంద్రరావు

పేర్నమిట్టలో చింతగుంట్ల జీవన్‌ను హత్య చేసి కేసు మాఫీకి యత్నించిన ఘటనలో మృతుడి భార్య జ్యోతికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.8.25 లక్షల రిలీఫ్, ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షను మంజూరైనట్లు దళితనేత నీలం నాగేంద్ర రావు తెలిపారు. ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని పేర్నమిట్ట గ్రామంలో 2020 ఫిబ్రవరి 24న చింతగుంట్ల జ్యోతి అనే ఎస్‌సి మహిళ తన భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాలూకా పోలీసులు క్రైమ్ నెంబర్ 33/2020 మాన్ మిస్సింగ్ కేసుగా నమోదు చేశారన్నారు. చింతగుంట్ల జీవన్ సెల్ ఫోన్ కాల్ డేటా రికార్డు పరిశీలించగా పేర్నమిట్ట గ్రోత్ వద్ద ఫోన్ లొకేషన్ కనిపించినట్లుతెలిపారు. అప్పటి సిఐ లక్ష్మణ్ అధికార పార్టీ మెప్పు కోసం జీవన్ కేసును తారుమారు చేశారన్నారు. మరుసటి రోజు జీవన్ మృతదేహం పేర్నమిట్ట కొండపై ఇంటి పక్క చర్చి సందులో కనిపించిందన్నారు. రెడ్డి కులానికి చెందిన మాధురి అనే అవివాహితతో వివాహేతుర సంబంధం ఉందనే అనుమానంతో జీవన్‌ను హత్య చేసి ప్రమాదంగా హంతకులు చిత్రీకరించారన్నారు. అప్పటి ఒంగోలు డిఎస్‌పి ప్రసాద్, ఒంగోలు తాలూకా సిఐ లక్ష్మణ్ జీవన్ హత్య కేసులో డిఫెన్స్ లాయర్లలా నిందితుల పక్షాన కాకి కథలు చెప్పారన్నారు. అనంతరం తాను అప్పటి ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్‌ను కలిసి రెడ్డి హంతకుల అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. దీంతో అప్పటి ట్రైనీ ఐఎఎస్ అధికారి జగదీష్‌కు ఈ కేసు అప్పగించారన్నారు. జీవన్ హత్య కేసు లో అనుమానితులను ట్రైనీ ఐపియస్ జగదీష్ పోలీస్ స్టేషన్ కు పిలిపించడం వైసిపి నేతల ఫోన్ కాల్స్‌తో పంపించి వేశారన్నారు. జీవన్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన డాక్టర్ లను బెదిరించినట్లు తెలిపారు. తాము డాక్టర్లను, ప్రభుత్వ హాస్పిటల్ ప్రిన్సిపల్‌ను కలిసి మెడికల్ బోర్డుతో రీ పోస్టుమార్టం చేయిస్తామని, హైకోర్టులో కేసు వేస్తామని చెప్పటంతో ఫొరెన్సిక్ వైద్యులు జీవన్‌ది హత్యగా నివేదిక ఇచ్చారు. కొంత కాలానికి ఈ కేసును సిసిఎస్ డిఎస్‌పికి విచారణ కు ఇచ్చినట్టు ఎస్‌పి లేఖ పెట్టారు. అనంతరం చింతగుంట్ల జీవన్ మర్డర్ కేసును కోల్డ్ స్టోరేజ్‌కు నెట్టేశారని తెలిపారు. కనీసం అండ్ డిటెక్టెడ్‌గా జీవన్ కేసు క్లోజ్ చెయ్యమని తాము జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్‌కు విజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు మూడేళ్ళ తరువాత జీవన్ హత్య కేసును అండ్ డిటెక్టెడ్‌గా నిర్ధారిస్తూ ఎస్‌పి ఉత్తర్వులు ఇచ్చారన్నారు. అండ్ డిటెక్టెడ్‌గా చేస్తే హత్య కేసుల్లో ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం రిలీఫ్‌గా ప్రభుత్వ ఉద్యోగం పెన్షను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు మార్చిలో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అందుకు సంబందించిన జీవో కాపీలను చూపించినట్లు తెలిపారు. అందులో భాగంగా కలెక్టర్ దినేష్ కుమార్ చేత జీవన్ భార్య జ్యోతికి ప్రభుత్వ ఉద్యోగం,. రిలీఫ్ రూ.8.25 లక్షల రిలీఫ్, సెంట్రల్ డిఎ తో కలిపి నెలకు 5 వేల రూపాయల పెన్షను మంజూరు చేయినట్లు తెలిపారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కొండపి

మహిళలు అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర బిసి సెల్ అర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల నారాయణస్వామి తెలిపారు. మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలో బాబు షూరిటి-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముప్పవరం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **మర్రిపూడి :** వైసిపిని ఇంటికి సాగనంపితేనే రాష్ట్రం బాగుపడుతుందని టిడిపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు తెలిపారు. మండల పరిధిలోని జువ్విగుంట గ్రామంలో బాబుషూరిటి- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వంచారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి ఆగడాలు, అకృత్యాలు , దోపిడిని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి ఎ. శ్రీను, మాజీ సర్పంచి మేదరమెట్ల సుబ్బారావు, నాయకులు బొమ్మినేని శ్రీనివాసరావు, పనుసులేటి సురేష్‌బాబు, పసుపులేటి దత్తాత్రేయ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

గ్రంథాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-కొండపి

ప్రతి రోజూ ఏదో ఒక సమయంలో గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సెక్రటరీ కాసు ఆదిలక్ష్మి విద్యార్థులకు సూచించారు.కొండపి శాఖ గ్రంథాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దసరా సెలవుల సందర్భంగా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న చదవడం మా కిష్టం కార్యక్రమ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆదిలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ గ్రంథాలయానికి వచ్చిన విలువైన పుస్తకాలు, పోటీ పరీక్షల పుస్తకాలను చదవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు, పాఠకులు పాల్గొన్నారు.

ముప్పవరం ఉపాధ్యాయుడికి ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-కొండపి

విద్యార్థులకు పరీక్షల పట్ల భయం పోగొట్టేందుకు కృషి చేసిన ముప్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజి ఉపాధ్యాయుడు కంచర్ల ఉమా నాగబ్రహ్మాచారికి భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రశంసాపత్రం పంపినట్లు పాఠశాల పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు ఆర్.శ్రీదేవి తెలిపారు. పరీక్షలపై ప్రధాన మోడి నిర్వహించిన చర్చ కార్యక్రమంలో ఉమా నాగబ్రహ్మాచారి పాల్గొనట్లు తెలిపారు. విద్యార్థులకు సైన్సు సబ్జెక్ట్‌లో వినూత్న ఆలోచనలు, సాంకేతికతతో కూడిన సరికొత్త ఆవిష్కరణలపై సలహాలు, సూచనలు చేసినందుకుగాను ఉమా నాగబ్రహ్మాచారిని మోడి ప్రశంసించినట్లు తెలిపారు. దేశ అభివృద్ధిలో ఇలాంటి ఉపాధ్యాయులు కృషి అవసరమని, శుభాకాంక్షలు తెలియచేస్తూ ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి తమ పాఠశాలకు లేఖ పంపినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఉమా నాగబ్రహ్మాచారిని పాఠశాల ఉపాధ్యాయులు, మిత్రులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

అభివృద్ధి, అవరోధాలపై సిపిఎం సదస్సు

ప్రజాశక్తి - బాపట్ల

శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి – అవరోధాలు అనే అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 22న స్థానిక ఎన్జీఒ భవన్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బాబురావు బుధవారం తెలిపారు. సదస్సుకు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అధ్యక్షత వహిస్తారని తెలిపారు. సదస్సుకు కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, పూర్వ శాసనమండలి సభ్యులు, జెవివి రాష్ట్ర అధ్యక్షులు ఎం గేయానంద్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి, విశ్రాంత ఐఐటి ఆచార్యులు కె విజయకుమార్, ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి కృష్ణమోహన్ హాజరవుతారని తెలిపారు.

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - పంగులూరు

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ మండలంలోని పలువురిని బుధవారం పరామర్శించారు. గొల్లపూడి హరిబాబు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఉండటంతో ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయం వాకబు చేశారు. కోటపాడు గ్రామానికి చెందిన మంద వెంకటేశ్వర్లు ఇటీవల మరణించిన విషయం తెలుసుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటేశ్వర్లు మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. మాజీ సర్పంచ్ పాలపర్తి ఇశ్రాయేలు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, ఇటీవల మరణించిన చిరంజీవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మోహనరావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భగవాన్ రాజుపాలెంలో చుండూరు వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమాల్లో ఆయన వెంట టిడిపి నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు పాల్గొన్నారు.

బోధనోపకరణలు అందజేస్తున్న ఎంపిపి లలితకుమారి

విద్యార్థులకు ఉపకరణాలు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెదపూడి పంచాయతీలోని జిలుగువారిపాలెం ఎంపీపీ పాఠశాలలో గ్రామానికి చెందిన దారం జయమ్మ జ్ఞాపకార్థం కుమారుడు శ్రీనివాసరావు విద్యార్థులకు పాఠశాల ఉపకరణాలు అందజేశారు. వీటిని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి చేతుల మీదగా అందించిన అనంతరం ఆమె మాట్లాడారు. తల్లి జ్ఞాపకార్థం విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, ప్యాడ్లు వంటి ఉపకరణాలు అందజేయటం అభినందనీయమని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. మధ్యాహ్న భోజనంతోపాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, బూట్లు అందజేస్తుందని చెప్పారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. నాడు నేడు ద్వారా పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఇంగ్లీష్ మీడియంతో పేదల పిల్లలను ప్రపంచ స్థాయికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. దీనికి తోడు దాతలు కూడా ఇలాంటి అవసరతలు తీర్చడం వలన విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు కలుగుతాయని అన్నారు. చిన్నారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో మల్లేశ్వరరావు ఉన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

పౌష్టికాహార స్టాల్ పరిశీలిస్తున్న ఎంపి మోపిదేవి

వేటపాలెం వైద్యశిభిరం పరిశీలిస్తున్న కరణం వెంకటేష్

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఆశయంతో సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణరావు అన్నారు. పట్టణంలోని ఆంధ్ర రత్న మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సురక్ష వైద్యశిభిరంలో ఆయన పాల్గొన్నారు. తొలుత ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు. అక్కడ ప్రజలకు అందుతున్న సౌకర్యాలు, వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాధారణ వ్యక్తిలా ప్రజలకు ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో వైద్యశిభిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలనేది జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ఉద్దేశ్యమని వివరించారు. ఏ ఒక్కరు అనారోగ్యంతో బాధ పడకూడదనే మంచి మనస్సుతో వైద్యులు ప్రజల వద్ద కే వచ్చి వైద్య పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని గుర్తించి ఆరోగ్య శ్రీ క్రింద మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేటపాలెం : ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు చేయించుకొని ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. మండలంలోని దేశాయిపేట సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాన్ని ఆయన సందర్శించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కళ్ళు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్య ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు, స్పెషల్ ఆఫీసర్ రాజా దెబోరా, తహశీల్దారు అశోక్ వర్ధన్, ఈఓఆర్డి శ్రీలక్ష్మి, వైసిపి మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జేసిఎస్ ఇంచార్జ్జి లేళ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, కట్టా జార్జ్ సామ్యేల్, దంతం హనుమంతు, కర్ణ లక్షరావు, ఆవుల అశోక్, ఖాదర్, పృథ్వి చంద్రమోహన్, గుత్తి రవి, పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, జిడుగు మస్తాన్, మిరియాల రాఘవయ్య, బూసం శ్రీను, వాయిల రమేష్, వెలంగారి వెంకటేశ్వర్లు, జమ్మి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

నిజాంపట్నం : జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలు వచ్చాయని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని ముత్తుపల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాన్ని ప్రారంభించారు. పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జగన్ ప్రారంభించారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది వివిధ రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్టు ఏడుకొండలురెడ్డి పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని ఉప్పుటూరు, కొల్లావారిపాలెం సచివాలయాల్లో జగనన్నఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో ఎంపిడిఓ వి ప్రద్యుమ్నకుమార్, ఇఒఆర్‌డి ఎ రామకృష్ణ, ఎంఇఒ2 వెంకటరామయ్య, పంచాయతి కార్యదర్శి వెంకట సుబ్బరావు, ఉప్పుటూరు సర్పంచ్ యర్రాకుల తిరుమలేశ్వరరావు, ఎంపిటిసి షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

సురక్ష కిట్లు అందజేస్తున్న వైసిపి నేత హరనాద్‌బాబు

పర్చూరు మండలం ఉప్పుటూరులో సురక్ష వైద్యశిబిరం

పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు

గడప గడపకు కార్యక్రమంలో వైసిపి ఇన్‌ఛార్జి కృష్ణచైతన్య

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కొండ మంజులూరు గ్రామంలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వైసీపీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని మరల తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని అన్నారు. ప్రతి వ్యక్తి సంక్షేమ పథకాల ఫలితాన్ని అనుభవించారని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా జగన్ పరిపాలన చేస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి చొప్పరపు ప్రభాకర్, ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, వైసీపీ జిల్లా నాయకులు జంపాని రవిబాబు, కొండ మంజులూరు సొసైటీ అధ్యక్షులు బొప్పూడి వెంకన్నబాబు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాయిని వెంకట సుబ్బారావు, భగవాన్‌రాజుపాలెం సర్పంచి డేవిడ్రాజు, నార్ని శ్రీనివాసరావు, ఎనికపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేటపాలెం : మండలంలోని పందిళ్ళపల్లిలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బుధవారం నిర్వహించారు. మహిళలు ఆయనకు హారతులు పట్టి స్వాగతం పలికారు. రైల్వే స్టేషన్ రోడ్డు, తోకపేట ప్రాంతాలలో ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తక్షణ పరిష్కారం అయ్యే వాటిని అధికారులతో చర్చించి పరిష్కరించారు. కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, వైసిపి మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, ఆర్బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, జెసిఎస్ ఇంచార్జ్జి లేళ్ల శ్రీధర్, రొండా భరత్, ఆవుల అశోక్, సాధు రాఘవ, పృధ్వీ చంద్ర మోహన్, రొండా శ్రీనివాసరెడ్డి, పిట్టు హనుమంతురెడ్డి, చెరుకూరి బల్నానాయుడు, గుత్తి మలయ్య, సజ్జ చంద్రశేఖర్, పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, బట్ట కోటేశ్వరరావు, నంగు ప్రభాకరరెడ్డి, నంగు రామిరెడ్డి, మదుల్లూరి సీత మహాలక్ష్మి, కొండపల్లి పుల్లయ్య, భూషణం శ్రీను, బుర్ల శివ, మల్లెల లలితరాజశేఖర్, ఎపిఎం శ్రీనివాసుల పాల్గొన్నారు.

గడప గడపకు కార్యక్రమంలో వైసిపి ఇన్‌ఛార్జి వెంకటేష్

పంచాయతీ స్థలంలో అక్రమ కట్టడాలు

పట్టించుకోని అధికారులు

ఆక్రమణ కనిపించలేదా..?

ప్రజాశక్తి - వేటపాలెం

ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేసేస్తున్నారు. ఇటీవల పంచాయితీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు విద్యుత్ అధికారులు ఖాళీ స్థలం పరిశీలించారు. శాఖా పరమైన అనుమతులు తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్ పెట్టేందుకు అధికారులు వచ్చి చూస్తే ఆ స్థలంలో కట్టడం వెలిసింది. దీంతో చేసేదేమీలేక వెనుదిరిగి వెళ్లారు. ఇక కళాశాలలో ఇంజనీర్‌గా పనిచేస్తున్న వ్యక్తి రోడ్డు మార్జిన్‌లో ఖాళీ స్థలంలో పాగా వేశాడు. స్వతహాగా ఆయన ఇంజనీరింగ్ కావడంతో కొద్దిపాటి స్థలాన్ని కూడా వృధా పోనీయడు. వేటపాలెం పంచాయతీ నాయనపల్లి గుంట శివాలయం వెనుక వైపు వేటపాలెం నుండి ఒంగోలు వెళ్లే ఆర్అండ్‌బి రహదారి ప్రక్కన రోడ్డు మార్గంలో పంచాయతీ స్థలం ఉంది. ఆ స్థలాన్ని కలిపేసుకున్నాడు. పనిలో పనిగా నాలుగు గదులు నిర్మించాడు. కమర్షియల్ నిర్మాణం నాలుగు నెలల నుండి చేస్తున్నారు. అధికారులు ఎవ్వరూ అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవటం గమనరహం. ఆ ప్రాంతంలో స్థానిక ప్రజలు లో వోల్టేజి విద్యుత్ సమస్యతో అల్లాడిపోతున్నారు. ఆ ప్రదేశంలో ట్రాన్స్‌ఫార్మర్ పెట్టేందుకు సంబంధిత అధికారులు సన్నాహాలు చేశారు. విద్యుత్ అధికారులు స్థలాన్ని పరిశీలించి వెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు అధికారులు వచ్చి చూస్తే అక్కడ అప్పటికే గదుల నిర్మాణం చూసి అవాక్కయ్యారు. దీంతో విద్యుత్ సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. పంచాయతీ ప్లాన్ అప్రూవల్ లేకుండా అసలు కట్టడం ఎలా చేపడతారని ఆ ప్రాంత వాసులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై కొందరు మాజీ ప్రజా ప్రతినిధులు సైతం పంచాయితీలో ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని అక్రమ కట్టడాన్ని తొలగించి ఆ స్థలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి ప్రజల లోఓల్టేజి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయితీ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణం

సైకిల్ యాత్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - అద్దంకి

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ చేపట్టిన సైకిల్ యాత్ర 11వ రోజుకు చేరింది. సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజ చేసిన అనంతరం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రారంభమైన సైకిల్ యాత్ర సింగరకొండపాలెం, కొత్తరెడ్డిపాలెం, చినకొత్తపల్లి మీదుగా గోవాడ వరకు 11కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేశారు. చంద్రబాబు అరెస్టులో వైసిపి ప్రభుత్వ కుట్రలను ప్రజలకు వివరించారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి దేశ రాజకీయాల్లో సీనియర్ నేతగా చంద్రబాబు ఎదిగారని అన్నారు. 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న విజనరీ నేతగా దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. 25ఏళ్లకే ఎమ్మెల్యేగా, 28ఏళ్లకే మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సిఎంగా, ప్రతిపక్ష నేతగా సేవలందించారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలతోపాటు దేశరాజకీయాల్లోనూ కీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ సవాళ్ళను ఎదుర్కొని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని

సైకిల్ యాత్రలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

అన్నారు. ప్రపంచంలో ఎవరికి సాధ్యంకాని విధంగా అమరావతి రాజధాని కోసం 33వేల ఎకరాల భూమిని రైతుల దగ్గర నుండి పూలింగ్ పద్ధతిలో సేకరించి రాజధాని నిర్మించారని అన్నారు. అలాంటి నాయకునిపై అసత్య, నిరాధార ఆరోపణలతో కేసులు పెట్టి రిమాండులో ఉంచడం దుర్మార్గమైన చర్యని అన్నారు. చంద్రబాబు అరెస్టుపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి కార్యకర్తలపై నియోజకవర్గంలో 300కుపైగా అక్రమ కేసులు పెట్టి భయబ్రాంతులను చేస్తున్నారని అన్నారు. అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు లేకుండానే దానిలో అవినీతి జరిగిందంటూ లోకేష్‌పై తప్పుడు కేసులు బనాయించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఫైబర్ నెట్ ఏర్పాటుకు రూ.5వేల కోట్లు ఖర్చు అవుతుందని, అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేయాలని నివేదిస్తే చంద్రబాబు విద్యుత్ స్తంభాల ద్వారా కేబుల్ వేస్తే తక్కువగా ఖర్చుతో నెట్ ఇవ్వవచ్చని సూచించారని అన్నారు. దానికి అనుగుణంగా ఫైబర్ నెట్ కు కేవలం రూ.290కోట్లతో పనులు చేసినట్లు తెలిపారు. 4ఏళ్లుగా ఏమీ చేయలేక చంద్రబాబు, లోకేష్ యాత్రలకు ప్రజాస్పదన చూసి ఓటమి భయంతో అక్రమ కేసులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైసిపి కుట్రలను టిడిపి కార్యకర్తలు ప్రజలకు వివరించాలని అన్నారు. 45ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఇందిరాగాంధీ, నాదెండ్ల భాస్కరరావు, లక్ష్మీపార్వతి వంటి వాళ్లు టిడిపిపై చేసిన కుట్రలను ఎదుర్కొని నిలిచిందని గుర్తు చేశారు. 16నెలల జైలు జీవితం, 38క్రిమినల్ కేసులు, 54డిశ్చార్జ్ పిటిషన్లు, లెక్కకు మించిన ఐపీసీ సెక్షన్లు, ఇటీవల పూర్తైన పదేళ్ల బెయిల్ కాలం వంటివే జగన్‌రెడ్డి సచ్ఛీలతని అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ యాత్రలలో జగన్‌రెడ్డి బండారం బయట పెడుతున్నారనే భయంతో నిర్భంధానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈనెల నెల 20న సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కరపత్రాలు పంపిణీ

చీరాలలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి కార్యకర్తలు

వేటపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి - చీరాల

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి కార్యకర్తలు కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు అరెస్టుకు వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని టిడిపి నేతలు హెచ్చరించారు. పిర్యాదులు, ఆధారాలు లేని కేసులో చంద్రబాబుపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కేసులు నమోదు చేశారని అన్నారు. వైసీపీ తీరును వివరిస్తూ టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని 13వార్డు, రూరల్ ప్రాంతాలలో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కొండ్రు రత్నబాబు, క్లస్టర్ ఇన్చార్జ్ రంగరాజు, ఉసురుపాటి సురేష్, నరాల తిరుపతి రాయుడు, షేక్ గౌస్, దగ్గుబాటి వెంకటరావు, అనపర్తి రత్నబాబు, పులిపాటి శేఖర్, రాసాల శ్రీనివాస్, షేక్ గౌస్, కుంచాల రామాంజనేయులు, షేక్ రజాక్, వడ్లమూడి వెంకటేష్, నాసిక ఆనంద్ పాల్గొన్నారు.

వేటపాలెం : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ఇన్చార్జ్ ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో రావూరిపేట మేకలవారివీధిలో నిరసన పత్రాలు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామన్నపేట టిడిపి అధ్యక్షులు ఉమ్మిటి శంకరరావు, బుద్ధి బసవచారి, గుత్తి వెంకట శివయ్య, లాల్ అహ్మద్, బండారు శివప్రసాద్, పింజల సతీష్, రోహిత్, యర్రా శివనాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

వైసీపీ పతనానికే చంద్రబాబు అరెస్టు

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

వైసీపీ పతనానికే చంద్రబాబును అక్రమ అరెస్టు చేశారని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మండలంలోని పాండురంగాపురంలోని గోల్డెన్ శాండ్స్‌లో బుధవారం నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిపై కేసులు బనాయించడాన్ని ఖండించారు. చంద్రబాబు అరెస్టుతో జగన్ ప్రభుత్వం అవసాన దశకు చేరిందన్నారు. టిడిపి బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు టి వీరాస్వామి, తాతా జయ ప్రకాష్ నారాయణ, సలగల రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.

సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న కరణం వెంకటేష్

పేదల కోసమే 'సురక్ష'

ప్రజాశక్తి - చీరాల

పేదల ఆరోగ్యం కోసం రాష్ట్రప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణంలోని పాపరాజుతోట పిహెచ్ సి పరిధిలోని ఎన్ఆర్ అండ్ పిఎం హై స్కూల్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాన్ని ఆయన పర్యవేక్షించారు. వైద్యసేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు, మునిసిపల్ కమిషనర్ రామచంద్రరెడ్డి, తోకల అనిల్, బత్తుల అనిల్, కంపా అరుణ్, గోలి రవి, షేక్ సుభాని, చిలుకొటి శ్రీను, మామిడాల సుబ్బారావు, తాడివలస దేవరాజు పాల్గొన్నారు.

పొలంలోనే వదిలేసిన 'సౌర' పంట

పొలంలోనే రైతులు వదిలేసిన సొరకాయలు

ప్రజాశక్తి - పంగులూరు

వర్షాభావం పరిస్థితులకుతోడు ధర లేకపోవడంతో సొరకాయల రైతులు దారుణంగా నష్టపోయారు. వర్షాలు లేక వాతావరణం అనుకూలించలేదు. దీంతో పంట దిగుబడి తగ్గింది. సొరకాయల రైతులు నిలువునా మునిగిపోయారు. మండలంలోని రామకూరులో ఖరీఫ్ పంటగా కొంతమంది రైతులు సొరకాయలు సాగు చేశారు. ఎకరాకు రూ.20నుండి రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టి సాగు చేసిన రైతులకు ఒక్క రూపాయి కూడా వెనుక్కురాని దయనీయ పరిస్థితి ఏర్పడింది. పంట సాగు చేసిన దగ్గర నుండి వర్షాలు కురవకపోవటంతో వేడి వాతావరణం ఏర్పడింది. దిగుబడి తగ్గిపోయింది. ఎకరా భూమిలో వారానికి వెయ్యి కాయల వరకు దిగుబడి రావాల్సి ఉండగా రెండు, మూడు వందల కాయలు మాత్రమే దిగుబడి వచ్చింది. దీనికి తోడు మార్కెట్లో ధర కూడా మరీ తక్కువగా ఉండటంతో రైతులకు ఏమి చేయాలో పాల్పోని పరిస్థితి ఏర్పడింది. కాయ ఒక్కొక్కటి ఒకటిన్నర రూపాయల నుండి రెండు రూపాయల వరకే దర పడటం వలన కనీసం కోత కూలీ ఖర్చులు కూడా రావని రైతులు కాయలు కోయటం మానుకున్నారు. అటు ధరలు లేక ఇటు కాయలు ముదిరి పోయి రైతులు పంటను పొలంలోనే వదిలేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు ఎకరానికి సుమారు రూ.40వేల వరకు నష్టపోవాల్సి వచ్చింది. సొరకాయలకు బయట మంచి రేటు ఉన్నప్పటికీ మార్కెట్ శక్తుల మాయాజాలంలో రైతులు నిలువునా నలిగిపోవలసి వచ్చింది.

కోత కూలీ కూడా రాదు... అందుకే వదిలేశాం

మిన్నేకంటి వెంకటేశ్వర్లు, సొర రైతు. రామకూరు.

తాను 75సెంట్లు సొరకాయల సాగు చేశానని, ధరలు లేకపోవడం వలన పంటను పొలంలోనే వదిలేశానని రైతు మిన్నేకంటి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో ఒక్కో సొరకాయ రెండు రూపాయలు మాత్రమే పలుకుతుందని తెలిపాడు. కనీసం కాయ ధర ఆరు రూపాయలు ఉంటే రైతుకు ఎంతో కొంత మేలు జరుగుతుందని చెప్పారు. కాయ కోత, బస్తాలు, రవాణా ఖర్చులే చాలా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కషాయం తయారీ వివరిస్తున్న శివనాగేశ్వరరావు

ప్రకృతి వ్యవసాయంతో దిగుబడులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఓలేరు గ్రామంలో గ్రామ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రాజెక్టు రిసోర్స్ పర్సన్ శివనాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో అజ్ఞాతరం కషాయం తయారీపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి వాతావరణ పరిస్థితులు కారణంగా వరి పంటపై పురుగు ఉధృతి, తెగుళ్ల అధికమయ్యాయని అన్నారు. వీటిని నివారించేందుకు రసాయన ఎరువులు, పురుగుమందులు వాడితే అధిక ఖర్చవుతుందని అన్నారు. పెరిగిన ఖర్చులతో వ్యవసాయం గిట్టుబాటు కానీ నేటి తరుణంలో రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగించుకోవాలని సూచించారు. ప్రకృతిలో లభించే ఆకులు, అలములతో పాటు పశువుల మూత్రాన్ని వినియోగించి కషాయం తయారు చేసుకుంటే లద్దె పురుగు, పచ్చ పురుగు నివారించవచ్చని అన్నారు. ఈ కషాయాన్ని 48గంటలు నిల్వ ఉంచి ఎకరాకు మూడు లీటర్లు చొప్పున పిచికారి చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి రావూరి వెంకట లలితకుమారి

ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రావూరి వెంకట లలిత కుమారి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సమైక్య ఆధ్వర్యంలో విజన్ బిల్డింగ్‌పై గ్రామ సంఘాల అధ్యక్షులకు నాలుగు రోజుల శిక్షణ ప్రారంభించారు. మండల సమైక్య అధ్యక్షురాలు కర్ర స్వరాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. మహిళల కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని ఎంపిపి అన్నారు. వీటిని గ్రామ ఐక్య సంఘాల అధ్యక్షులు గుర్తించి మహిళలకు చేరవేయాలని అన్నారు. జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి మాట్లాడుతూ మండల సమైక్య ఆధ్వర్యంలో పనిచేస్తున్న గ్రామ సంఘాలు, చిన్న చిన్న సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ సంఘాలలో కొనసాగే ఆర్థిక లావాదేవీలను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేసుకుంటూ అభివృద్ధి వైపు పయనించాలన్నారు. ఎపిఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సభ్యురాలు సంఘంలో చేరకముందు ఏ విధంగా జీవించింది చేరిన అనంతరం ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టు అందించే రుణాలతో ఆర్థికంగా ఏ విధంగా ముందుకు వెళ్లిందనే దానిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళల స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. పొదుపు సంఘాల ద్వారా కల్పిస్తున్న ఆర్థిక ప్రయోజనాలను మహిళలకు వివరించాలని అన్నారు. ఈ నాలుగు రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు రజిని, ఆనోక్, సాంబయ్య, అకౌంటెంట్ బత్తుల శిరీష పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

పిఎఫ్ బకాయిలు చెల్లించని యజమానులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-చీమకుర్తి

కార్మికులకు పిఎఫ్ బకాయిలు చెల్లించని గ్రానైట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. గ్రానైట్ కంపెనీల వద్ద కార్మికులతో బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ నాలుగేళ్లగా నాసా, హంస, ఎంటర్‌ప్రైజెస్ గ్రానైట్ కంపెనీల యాజమాన్యాలు కార్మికులకు పిఎఫ్ చెల్లించకుండా ఆనగదును వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. పిఎఫ్ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల రిటైర్డు అయిన కార్మికులు లోన్,పెన్షను సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. వెంటనే పిఎఫ్ బకాయిలు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేక పోతే పిఎఫ్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, గ్రానైట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కనకరాజు, అప్పలనాయుడు,రవి, జానీ,శరవన్న, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకా వెనుకబాటే..

- పాలకుల్లో కొరవడిన చిత్తశుద్ధి
- అభివృద్ధికి నోచని

పసుపుమడుగు చెంచుగూడెం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

స్వాతంత్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచి పోయాయి. ప్రపంచం సాంకేతిక రంగంలో పరుగులు తీస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. అయినప్పటికీ పెద్దదోర్నాలకు కూతవేటు దూరంలో ఉన్న పసుపు మడుగు చెంచుగూడెం మాత్రం నేటికీ అభివృద్ధిలో వెనుకబడి ఉంది. కనీస సౌకర్యాలు కూడా చెంచు గిరినులు అల్లాడుతున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా, అధికారులు వచ్చి పోతున్నా ఇక్కడి గిరిజనుల జీవితాల్లో మార్పులు రావడం లేదు. విద్యా, వైద్యం, తాగునీరు, పక్కా గృహాలు వంటి కనీస సౌకర్యాలకు నోచక దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు.

పెద్దదోర్నాలకు నాలుగు కిమీ దూరంలో పసుపు మడుగు చెంచుగూడెం ఉంది. ఆ గూడెంలో 70 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ పక్కా గృహాలు నిర్మించారు. అవి శిథిలావస్థకు చేరాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఒక్క పక్కా గృహం కూడా మంజూరు కాలేదు. దీంతో స్థానికులు పగలు చెట్ల కింద, రాత్రులందు మైదానంలో గడపాల్సి వస్తోంది. శిథిలావస్థలో ఉన్న ఇళ్లకే ఆర్భాటంగా ఇంటింటికి ఒక కుళాయి వేసి దానికి అనుసంధానంగా ట్యాంకును నిర్మించి అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి బిల్లులు చేసుకున్నారు. ఒక్కపూట కూడా కుళాయి ద్వారా చుక్కనీరు రావడం లేదు. దిమ్మెలు అడ్డంపెట్టి మరుగుదొడ్లు నిర్మించినట్లుగా కాకి లెక్కలు చూపి కాంట్రాక్టర్లు బిల్లులు మింగారు.గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలు పక్కదారి పడుతున్నాయి. పంట రుణాలు, ట్రెకార్ లోన్‌లు, బోర్లు, మోటార్లు ఐటిడిఎ ద్వారా మంజూరైనప్పటికీ ఐటిడిఏలో చక్రం తిప్పే చెంచు పెద్దలు మాత్రమే వాటిని దక్కించుకుంటున్నారు. మండల కేంద్రానికి నాలుగు కిమీ దూరంలో ఉన్న గిరిజన గూడెం పరిస్థితే ఇలా ఉంటే దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజన గూడేల పరిస్థితి ఇట్టే అర్ధమవుతుంది.

పసుపు మడుగు చెంచుగూడెం

గిరిజనుల పట్ల చిన్నచూపు

కోటయ్య, గిరిజనుడు, పసుపు మడుగు చెంచుగూడెం

ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నా గిరిజనుల పట్ల చిన్నచూపు కొనసాగుతూనే ఉంది. సమస్యలు పరిష్కరించడం బాబూ అంటు పదలాది సార్లు వినతులు సమర్పించినా స్పందించలేదు. గిరిజన సంక్షేమం పట్టని ప్రభుత్వాలు ఉన్నా, లేకున్నా ఒక్కటే. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస వసుతులు కల్పించేందుకు కృషి చేయాలి.

సమస్యల పరిష్కారానికి కృషి

డాక్టర్ పి రవీంద్రారెడ్డి, ఐటిడిఏ పీవో, శ్రీశైలం

గిరిజన గూడెంలో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాను. పక్కా గృహాల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు ఆదేశాలిస్తాం. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం గిరిజనులకు అందేలా కృషి చేస్తా.

ఆరోగ్య సురక్షతో పేదలకు రక్ష : కలెక్టర్

ప్రజాశక్తి-టంగుటూరు

జగనన్న ఆరోగ్య సురక్షతో నిరుపేదల ఆరోగ్యానికి రక్ష అని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సేవలు సక్రమంగా అందేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వైద్య విభాగాలు, చేస్తున్న వైద్య పరీక్షలు, మందులు పంపిణీ తో పాటు కొంతమంది పేషెంట్లతో వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన ఓ మహిళకు స్టాల్‌లోని పౌష్టికాహారాన్ని కలెక్టర్ స్వయంగా తినిపించారు. అనంతరం ఆరోగ్య సురక్ష కిట్లను పేషెంట్లకు అందజేశారు. వైద్య శిబిరంలో 308 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ శ్రీ వల్లూరమ్మ దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, టంగుటూరు తహశీల్దార్ కొల్లిబోయిన సంజీవరావు, వైసిపి మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, సిడిపిఒ మల్లేశ్వరి, పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ బాలాజీ అశోక్, డాక్టర్ ప్రసాద్ బాబు, డాక్టర్ దివ్యశ్రీ, స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ విజయేంద్ర, వల్లూరమ్మ దేవస్థానం ఇఒ బద్దెపురి రమేష్, పాలకవర్గం చైర్మన్ కాలే శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ కుమార్, వైసిపి నాయకులు కుందం హనుమారెడ్డి, ననగర కోటి తదితరులు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండల పరిధిలోని వినోదరాయునిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని ఎంపిపి నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులు ప్రారంభించారు ఈసందర్భంగా ఎంపిపి అంజమ్మ మాట్లాడుతూ పేదలకు ఇంటి వద్దనే కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రోగులకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ రాష్ట్ర డైరెక్టర కంచర్ల సుధాకర్, సర్పంచి ఘట్టమనేని అశోక్ బాబు , కోటయ్య, ఎంపిడిఒ జయమణి, తహశీల్దారు సుజన్ కుమార్ , గుండు హరిబాబు, బాలకష్ణ ,డాక్టరు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, వాలంటీర్లు పాల్గొన్నారు. **కొత్తపట్నం :** జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలకు 53 రకాల వైద్యసేవలు అందిస్తున్నట్లు ఎంపిడిఒ సుజాత తెలిపారు. మండల పరిధిలోని గమళ్ల పాలెం, వజ్జిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని గమళ్లపాలెం ,వజ్జిరెడ్డిపాలెం సర్పంచులు రమణమ్మ, జాలిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు ఆరోగ్యం పై ప్రత్యేక దష్టి సారించినట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, గొండ్లపాలెం సర్పంచి బలగాని రమణమ్మ, వజ్జిరెడ్డిపాలెం సర్పంచి జాలిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, వైస్ ఎంపీపీ తాత ఉమామహేశ్వరి, అంగన్‌వాడీ సూపర్ వైజర్ అనురాధ , నాయకులు సుబ్బారావు , నాంచార్లు ,జాలయ్య, తాత శ్రీను తదితరులు పాల్గొన్నారు **ఒంగోలు :** ప్రతి ఇంటికి కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆరోగ్య శ్రీస్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల అశోక్ బాబు తెలిపారు. ఒంగోలు సెయింట్ జేవియర్స్ స్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యశిబిరాన్ని సందర్శించి డాక్టర్లు, రోగులతో మాట్లాడారు. అవసరమైన వైద్యం అందిస్తున్నారా లేదా అని రోగులను ఆరా తీశారు. ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యం అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెన్నపూస కుమారి, గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి, వైసిపి నాయకులు వెన్నపూస వెంకటేశ్వర్లరెడ్డి, డాక్టర్ అభిజ్ఞ, ఎఎన్‌ఎంలు ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

టంగుటూరులో మహిళకు పౌష్టికాహారం తినిపిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలులో రోగులతో మాట్లాడుతున్న డాక్టర్ యాదాల అశోక్‌బాబు

కొత్తపట్నంలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచులు

నాగులుప్పలపాడులో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులు